



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 18-05-2022 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 205 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# ప్రాజెక్టుతో చరిత్ర సృష్టించబోతున్నాం

- ఒకే యూనిట్‌లో సౌర, పవన, హైడల్ విద్యుదుత్పాదన
- ప్రాజెక్ట్ దేశానికి సరికొత్త మార్గం చూపుతుంది
- ప్రపంచంలోనే అత్యధికంగా విద్యుత్ ఉత్పత్తి

సీమసిగలో మెగా పవర్ ప్రాజెక్ట్.. సీఎం జగన్ చేతులమీదుగా శంకుస్థాపన





ఓర్వకల్లు: కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుమ్మితం తండాలో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ ప్రాజెక్టుకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఒకే యూనిట్‌లో సౌర, పవన, హైడల్ విద్యుదుత్పాదన జరుగుతుందని.. ఈ ప్రాజెక్టు ద్వారా చరిత్ర సృష్టించబోతున్నామని చెప్పారు. శిలాజ ఇంధనం ద్వారా విద్యుదుత్పత్తిని తగ్గించే ఈ ప్రాజెక్ట్ దేశానికి సరికొత్త మార్గం చూపుతుందని జగన్ వ్యాఖ్యానించారు. నిరంతరం పునరుత్పాదక విద్యుదుత్పత్తి చేయడం ఈప్రాజెక్టు ప్రత్యేకత అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ చేపట్టిన ఈ ప్రాజెక్టు.. భవిష్యత్తులో మిగిలిన తరువాయి 2లో..


## ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డిని కలిసిన కె.కె రాజు



కర్నూలు (విజయభాను న్యూస్): కర్నూలు జిల్లాలో జరిగిన ప్రపంచంలోనే అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక పవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం పవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను

- రెండోసారి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- నాపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తాను
- రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కృషి చేస్తాను
- రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడంలోనూ పని చేస్తాను
- ఇద్దరు బీసీలకు అవకాశం ఇవ్వడం మంచి నిర్ణయం
- బీసీల పట్ల సీఎం జగన్ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం
- సీఎం జగన్, భారతిగార్లకు ధన్యవాదాలు తెలిపిన విజయసాయిరెడ్డి




తాడేపల్లి (విజయభాను న్యూస్): రెండోసారి నాపై నమ్మకం ఉంచి, నాపై అచంచల విశ్వాసంతో ముఖ్య మంత్రి వైయస్ జగన్, రాజ్యసభకు పంపించడం నాకు చాలా సంతోషంగా ఉంది. జగన్‌కి, ఆయన కుటుంబ సభ్యులు భారతమ్మకి నేను మస స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ జేసు కుంటున్నానని ఎంపీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారునాపైన ఉంచిన బాధ్యత సక్రమంగా నిర్వర్తిస్తాను.

రాజ్యసభ అనేది రాష్ట్రాల సభ కాబట్టి రాష్ట్ర సమస్యలను పార్టీపరం గానూ, సీఎం మనసులోని ఆకాంక్షలకు అనుగుణంగానూ నడుచు కుంటూ, ప్రజల ఆకాంక్షలు, రాష్ట్ర ప్రయోజ నాలు కాపాడతానని తెలియజేస్తు న్నానని విజయసాయి రెడ్డి హామీ ఇచ్చారు.తాడేపల్లిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు రాజ్యసభలో ఉన్న ఆరుగురు సభ్యుల్లో ముగ్గురు బీసీలు. నాన్ బీసీల్లో నేను రిటైర్ అవుతుండగా, మిగతా వారు నలుగురు ఉంటారు. ఇప్పుడు ఎన్నిక కాబోతున్న నలుగురిలో ఇద్దరు బీసీలు. వచ్చే నెల నాటికి రాజ్యసభలో మొత్తం 9 మంది వైయస్సార్‌సీపీ సభ్యులు ఉంటే, వారిలో 5గురు బీసీలు ఉంటారు. దీన్ని బట్టి బీసీలకు సీఎంగారు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారనేది చాలా స్పష్టంగా అర్థమవుతుంది.

బీసీ. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు, బడుగు, బలహీన వర్గాలకు వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు ఇస్తున్న ప్రాధాన్యత, వారికి సమాజంలో అన్ని వర్గాలతో సమానంగా నడిపించాలన్న ఆయన ఆకాంక్ష స్పష్టంగా తరువాయి 2లో..

## పెద్దల సభలో బీసీలకు పెద్ద పీట

- పెద్దల సభకు ఇద్దరు బీసీలను ఎంపిక చేసిన వైఎస్ఆర్సీపీ
- రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన వైఎస్ఆర్సీపీ
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మరో అభ్యర్థిగా బీదా మస్తాన్ రావు
- స్థానిక ఎన్నికల నుండి రాజ్యసభ వరకు అన్నింటా బీసీలకు అగ్రతాంబూలం



తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీస్ (విజయభాను న్యూస్): సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద వైయస్సార్‌సీపీ రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, వైయస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి. రాజ్యసభకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా విజయసాయిరెడ్డి, ఆర్.కృష్ణయ్య, ఎస్.నిరంజన్‌రెడ్డి, బీదా మస్తాన్‌రావులను ఎంపిక చేసినట్లు బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డిలు ప్రకటించారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం ఇస్తూ, వారిలో ఉన్న రాజకీయ పటిమకు అవకాశం ఇవ్వాలని సీఎం జగన్‌గారు నిర్ణయించారు.

అందులో భాగంగానే బలహీనవర్గాలకు చెందిన ఇద్దరు ఆర్.కృష్ణయ్య, బీదా మస్తాన్‌రావును రాజ్యసభ సభ్యులుగా ఎంపిక చేశారు. గతంలో కూడా ఇద్దరు బీసీలు.. పిల్లి సుభాష్‌చంద్రబోస్, మోపిదేవి వెంకట రమణలకు అవకాశం ఇచ్చారు. ఇది రాష్ట్ర చరిత్రలో గతంలో ఏనాడూ జరగలేదు. బలహీన వర్గాలకు జగన్ మోహన్ రెడ్డిగారు సముచిత స్థానం కల్పించినట్టుగా గతంలో ఎవరూ చేయలేదు. ఇందుకు తరువాయి 2లో..

### పోలవరం ప్రాజెక్ట్ డిజైన్ల ఖరారుపై

## కేంద్ర జల్‌శక్తి శాఖ సమావేశం

న్యూఢిల్లీ: పోలవరం ప్రాజెక్ట్ డిజైన్ల ఖరారుపై మంగళవారం మధ్యాహ్నం.3 గంటలకు జల్‌శక్తి శాఖలో సమావేశం నిర్వహించనున్నారు. కేంద్ర జల్‌శక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరాం నేతృత్వంలో ఈ భేటీ జరగనుంది. నిధుల మంజూరుపై రేపు ఆ శాఖ కార్యదర్శి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయనున్నారు. గోదావరి వరద ఉధృతికి పోలవరం ప్రధాన డ్యామ్ (ఈసీఆర్ఎఫ్) నిర్మాణ ప్రాంతంలో కోతకు గురైన తరువాయి 2లో..




# పారిశుద్ధ్య నిర్వహణపై
# నగర మేయర్ ఆగ్రహం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పారిశుద్ధ్య నిర్వహణ సరిగా చేయకపోవడం పై నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శానిటరీ సూపర్వైజర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె జోన్-3, 17వ వార్డు పరిధిలోని ఎంవిపి కాలనీ సెక్టర్ - I & II లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో పారిశుద్ధ్యం సరిగా లేదని, ఎక్కడ చెత్త అక్కడే ఉందని, చెత్త పోగులు తరలించక పోవడంపై ప్రజారోగ్యపు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శానిటరీ ఇన్స్పెక్టర్ కు ఒక నెల జీతం నిలుపుదల చేయాలని, శానిటరీ సూపర్వైజర్ ను అనకాపల్లికి బదిలీ చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. విధనిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించేదిలేదని అధికారులను హెచ్చరించారు. వార్డులో పారిశుద్ధ కార్మికులచే కాలువలు, రోడ్లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. నిత్యం ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాల్సిన మనమే చెత్తను ఎత్తించికపోతే ఎలా అని ప్రశ్నించారు. తడి-పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించాలని, పిన్ పాయింట్ వారిగా నిర్ణయించిన సమయానికే పారిశుద్ధ కార్మికులు ఉండేలా చూడాలని, చెత్త తరలించే వాహనాలు రూట్ మ్యాప్ ప్రకారం ఆ యా సమయానికి వచ్చి చెత్త తీసుకొని వెళ్లేలా చూడాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో వార్డు కార్పొరేటర్ గేదల నాగరాజు, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి కొళాయి పనులు వేగవంతం చేయాలి

**- స్పీకర్ తమ్మినేని సీతారాం**



ఆమదాలవలస : జల జీవన్ మిషన్ ద్వారా ఆమదాలవలస నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి మంచి నీటి కొళాయి పథకాన్ని సకాలంలో పనులు పూర్తి చేసి త్రాగు నీటిని అందించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం ఆదేశించారు ఆమదాలవలస స్పీకర్ క్యాంప్ కార్యాలయం వద్ద గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో జరిగిన సమీక్ష సమావేశం లో ఆమదాలవలస నియోజవర్గం లో జన జీవనం ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఆమదాలవలస నియోజకవర్గంలో 275 గ్రామాలకు గాను 221 గ్రామాలు టెండర్లు పూర్తిచేసుకొని పనులు ప్రారంభ దశలో ఉన్నాయాన్నారు, 20 గ్రామాల్లో ఇంటింటికి మంచి నీటి కొళాయి పనులు పూర్తి చేసుకొని ప్రారంభ దశలో ఉన్నాయన్నారు మండలంలో బెల్లమం, లోద్దల పేట గ్రామాలలో పనులు జరుగుతున్నాయని అధికారులు తెలియజేశారు. అదేవిధంగా ఆమదాలవలస మండలానికి సంబంధించి 51 గ్రామాలకు మరియు బూర్జ మండలం సంబంధించి 77 గ్రామాలకు నారాయణపురం నుండి మంచి నీటిని లిఫ్ట్ చేసుకునే విధంగా సుమారు 100 కోట్లతో జరుగు పనులకు ప్రతిపాదనలు పంపించామన్నారు అదేవిధంగా పొందూరు మండలం లో 60 కోట్లతో 75 గ్రామాలకు గంధ్రేడు నుండి మంచి నీటిని లిఫ్ట్ చేసుకునే విధంగా మరియు సరుబుజ్జిలి మండలం సంబంధించి 60 కోట్లతో 75 గ్రామానికి సంబంధించి తెలిగి పెంట వద్ద ఉన్న కెనాల్ నుండి మంచి నీటిని లిఫ్ట్ చేసుకునే విధంగా ప్రతిపాదనలు పంపించామన్నారు ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనజీవన మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటిని అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని ఆయన అన్నారు. ఆయన సుదీర్ఘ పాదయాత్రలో ఎందరో మహిళలు మంచినీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారన్నారు. పనులు వేగవంతం చేయాలని ఇంటింటికి మంచి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఈ పి సూర్యనారాయణ, డి ఈ ఈ లలిత కుమారి, జె ఈ ఈ అబ్బాస్,మౌళి,పూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా కలెక్టర్ ను కలిసిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం : అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ ను జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అనకాపల్లి కలెక్టర్ ని వారి కార్యాలయంలో కలిశారు. మంగళవారం ఆయన అనకాపల్లి జిల్లాలో ఉన్న జోన్- 7 అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా వారిరువురు జివిఎంసిలో 7వ జోన్ లో 5 వార్డులు ఉన్నందున, వాటి అభివృద్ధి, వార్డులలో ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపయాలు, సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్యం, పార్కుల అభివృద్ధి, రోడ్లు, కాలువల ఆధునీకరణ తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ అనకాపల్లి జోన్ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ను తెలపగా, అనకాపల్లి జిల్లాలోని 7వ జోన్ లో 5 వార్డుల ప్రజలకు మెరుగైన జీవన విధానానికి ఉత్తమ మార్గాలను చూపుతానని కలెక్టర్ తెలిపారు.

## 8వ జోన్ అభివృద్ధి పనులపై ఆరా తీసిన నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :- జోన్-8లో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సమీక్షించారు. మంగళవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం ఆమె ఛాంబర్ లో 8వ జోన్ కార్పొరేటర్స్, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్లు, కార్య నిర్వాహక ఇంజనీర్లతో గత రెండు సంవత్సరాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జోన్ లో జరుగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులుతో పాటు రోడ్లు, కాలువలు, గెడ్డల ఆధునీకరణ, అర్బన్ హెల్త్ ప్రైమరీ సెంటర్లు, కళ్యాణ మండపాల నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధి పనులు, పార్కుల ఆధునీకరణ, త్రాగునీరు, మురుగునీటి శుద్ధి తదితర అంశాలపై జోన్-8కి సంబంధించి వార్డుల వారీగా అడిగి తెలుసుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలు వార్డుల వారీగా అడిగి తెలుసుకున్నారు. వార్డుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డుకు కేటాయించిన ఒక కోటి యాభై లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ఏ ఏ మేరకు పూర్తయ్యాయని నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పాలకమండలి ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రతి వార్డుకు 5 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, జోన్ లో ఆ నిధులు ఏ ఏ పనులకు కేటాయించి, ఎంత పనిచేశారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే వార్డులలో కేటాయించిన నిధుల యొక్క పనులను, రెండు నెలలలో పూర్తి చేయాలని, రోడ్లు ఎక్కువగా గుంతలు పడిఉన్నాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన ప్యాచ్ వర్కులు వేయాలని ఆదేశించారు. 8వ జోన్ లో త్రాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 8వ జోన్ కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రాజెక్టుతో చరిత్ర సృష్టించబోతున్నాం



రాష్ట్రాలు అమలు చేసేందుకు ఆదర్శంగా ఉంటుందని సీఎం అన్నారు. ఈ ప్రాజెక్టును గ్రీన్‌కో ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.15వేల కోట్ల పెట్టుబడితో చేపడుతోందని వివరించారు.

**రాబోయే 5 ఏళ్లలో పూర్తి**

మొత్తం 5,410 మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి నేషనల్ గ్రిడ్‌కు అనుసంధానించి ఓరక్వల్లు పీజీసీఐఎల్/సీటీయూ విద్యుత్ సబ్ స్టేషన్ ద్వారా దేశంలోని డిస్కామ్‌లు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని రాబోయే 5 ఏళ్లలో పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభిస్తారు. రూ.15 వేల కోట్ల పెట్టుబడితో స్థాపించే ఈ పవర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకుంటే 23 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాల లభిస్తాయి. అంతేకాక స్థానికంగా ఉన్న పరిశ్రమలు, హెూటళ్లలో విద్యుత్ కోతలకు చెక్ పెట్టవచ్చు.

**ప్రపంచంలోనే అత్యధికంగా విద్యుత్ ఉత్పత్తి**

గ్రీన్‌కో ఎనర్జీస్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యధికంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 4,766.28 ఎకరాల భూమిని కేటాయించింది. ఇప్పటికే 2,800 ఎకరాలను కంపెనీకి అప్పగించింది. ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులో భాగంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి 3000 మెగావాట్లు, విండ్ 550 మెగావాట్లు, హైడల్ పవర్ 1860 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు.

**పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్**

ప్రపంచంలోనే తొలి ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుమ్మితం తాండాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంకురార్పణ చేశారు. అంతకు ముందు అక్కడ ఏర్పాటు చేసిన ఓ పైలాన్‌ను సీఎం జగన్ ఆవిష్కరించారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఓర్వకల్లు మండలం గుమ్మితం తాండాలో పవర్ ప్రాజెక్ట్ త్రీడీ మోడల్ నమూనాను ప్రారంభించారు. ఒకే యూనిట్ నుంచి సోలార్, విండ్, హైడల్ పవర్లను ఉత్పత్తి చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. ఈ ప్రాజెక్ట్ ద్వారా 5,230 మెగావాట్ల ఉత్పత్తి చేస్తారు.

## మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను

కనిపిస్తోంది.

ఆర్.కృష్ణయ్య బీసీ ఉద్యమ నేత. ఆయనకు అపార అనుభవం ఉంది. ఇక్కడ ప్రాంతం అని చూడకుండా, బీసీలను మిగతా సామాజిక వర్గాలకు సమాంతరంగా ఈ రాష్ట్రంలో ఆర్థికంగానూ, రాజకీయంగానూ, సామాజికంగానూ ఉన్నత స్థానంలో పెట్టాలన్న ఆశయం మేరకే సీఎం జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

రాజ్యసభకు పార్టీ నుంచి ఎంపిక చేసిన వారు రాష్ట్రానికి సంబంధించిన వారా? కాదా? అన్నది కాదు ఇక్కడ ప్రశ్న. వారు బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాలు కాపాడతారా? రాష్ట్ర ప్రయోజనాలు కాపాడగలరా?. వారు రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగపడతారు అన్నటు వంటిదే ఇక్కడ ప్రధానం. మా సీఎంగారు చాలా కరెక్ట్గైన నిర్ణయం తీసుకున్నారు. ఆయన నిర్ణయంలో ఏ మాత్రం తప్పులేదని విజయసాయి రెడ్డి తెలియజేశారు..

### పోలవరం ప్రాజెక్ట్ డిజైన్ల ఖరారుపై
## కేంద్ర జల్‌శక్తి శాఖ సమావేశం

ప్రాంతాన్ని పూడ్చుటం, కొంత భాగం దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్‌ను పటిష్ఠం చేయడంపై చర్చించేందుకు సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ), డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్ (డీడీఆర్పీ), పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) అధికారులతోపాటు రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఈనెల 11న సీడబ్ల్యూసీ డైరెక్టర్ ఖయ్యూం అహ్మద్ నేతృత్వంలోని అధికారుల బృందం పోలవరం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధ్యయనం చేసింది.

## ఉపాధ్యాయుల నిరసన కార్యక్రమం



విశాఖపట్నం : సీపీఎస్ రద్దు, టెన్త్ పరీక్ష పేపర్ల వాల్యుయేషన్, ఇతర సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు ఉపాధ్యాయ సంఘాలు విశాఖలో మహా నిరసన చేపట్టాయి. క్వీన్‌మేరీ పాఠశాల వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఉపాధ్యాయులు తమ డిమాండ్లను నెర వేర్చాలని నినాదాలు చేశారు. తమ సమస్యలను ఎన్నో సార్లు ఉన్నతా ధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని.. అందుకే నిరసనకు దిగాల్సి వచ్చిందని ఉపాధ్యా యులు చెప్పారు. పదో తరగతి పరీక్ష పేపర్ల వాల్యుయేషన్‌కు సంబం ధించి గతంలో 50 మార్కుల పేపర్‌కు రూ.6 ఇచ్చేవారని.. ఇప్పుడు పేపర్ 100 మార్కులైనా అదే మొత్తం ఇస్తున్నారనిఆవేదన వ్యక్తం చేశారు.

# అభివృద్ధి పథంలో ఎరకన్నపాలెం

**- తారు రోడ్డు, సిమెంట్ రోడ్, ఇంటింటా కుళాయి, ఆర్బీకే..**
**- కోటి రూపాయలు రుణమాఫీ, నాలుగు కోట్ల పథకాల ద్వారా లబ్ధి**



నర్సీపట్నం (విజయభాను న్యూస్) :: గ్రామంలో మహిళలకు కోటి రూపాయల మేర రుణమాఫీ చేసామని, సంక్షేమ పథకాలు రూపేనా నాలుగు కోట్ల రూపాయలు గ్రామానికి అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిదేనని నర్సీ పట్నం ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం నర్సీపట్నం యరకన్నపాలెం గ్రామంలో గడప గడపకు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యేకు ఎంపీపీ సుర్ల రాజేశ్వరికి గ్రామం లో ఘనంగా స్వాగతం పలికారు. మంగళహారతులు పట్టారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని, పాఠశాలలో నిర్మించిన అదనపు గదులను ప్రహరీ గోడను ప్రారంభోత్సవం చేశారు. 40 లక్షల రూపాయలతో ఇంటింటికి కుళాయి కూడా అందించే ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గతంలో లేనివిధంగా సచివాలయం వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి నెల ఇంటికి వచ్చి తలుపు తట్టి పింఛను ఇస్తున్నారని అభినందించారు. ఘనంగా ఎమ్మెల్యే కు ఎంపీపీ కి సన్మానం చేశారు. ముఖ్యంగా గ్రామానికి తారు రోడ్డు వేసి ప్రజల యొక్క ఆకాంక్ష తీర్చినందుకు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో సున్నా వడ్డీ చెక్కు లను పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నారాయ ణమ్మ, మాజీ ఎంపిటిసి బాలు, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ఎంపీడీవో యన్ జయ మాధవి,ఐకేపి రమా,సిడిపిఓ రమణి, హౌసింగ్, ఉపాధి హామీ అధికారులు తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.




# సొవ్వ గ్రామ పంచాయతీలో సాగునీరు అందించేందుకు కృషి :ఎంపీపీ బాక ఈశ్వరి





అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : నియోజకవర్గంలోని డుంబ్రిగుడ మండలం సొవ్వ పంచాయితీ పరిధిలో మలివలస, పనసవలస రెండు గ్రామాలకు సుమారు..

30-40 ఎకరాలకు సాగునీరు కోసం 80-50 పెద్దా చెరువు నిర్మించి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోనునట్టు మంగళవారం ఎంపీపీ బాక ఈశ్వరి తెలిపారు అనంతరం జాతీయ గ్రామీణ్ణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పని పూర్తి చేయాలనీ సంబంధిత స్థానిక జాతీయ గ్రామీణ్ణ ఉపాధిహామీ ఎపి ఓ దొరబాబు. కు టీఏ.రాజేశ్వరి. పిల్డ్ అసిస్టెంట్ రెల్లి, లక్ష్మి కి ఈ సందర్భంగా దేశించారు అనంతరం గ్రామంలో గాలా స్థలానికి పరిశీలించారు ఈ కార్య క్రమంలో వైసీపీ మండలం నాయకులు సింహాచలం, నరసింగరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మీడియా వ్యవస్థను అవహేళన చేస్తూ కులం పేరుతో పిలిచి అధికార జులుం చూపించడం సమంజసం కాదు

**భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు**



భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : సోమవారం పద్మనాభ మండలం కోరాడ లో జరిగిన వై ఎస్ ఆర్ సి పి రైతు భరోసా కార్యక్రమ బహిరంగ సభలో టీవీ ఫైవ్ రిపోర్టర్ గణేష్ ను మాజీ మంత్రి మరియు భీమిలి శాసనసభ్యులు అయిన ముత్తం శెట్టి శ్రీనివాస్ అవంతి) హెచ్చరిస్తూ ఏ పంతులు నీ అంతు చూస్తా అని మీడియా వ్యవస్థను అవహేళన చేస్తూ ఒక కులం పేరుతో పిలిచి తన అధికార జులుం చూపించడం ఎంత మాత్రం సమంజసం కాదని ఈ సంఘటన మేము తీవ్రంగా ఖండిస్తున్నా మని భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు తెలియజేశారు అలాగే టీవీ ఫైవ్ రిపోర్టర్ గణేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి మానసిక స్థైర్యాన్ని ఇచ్చి సంఘీ భావాన్ని తెలియజేసారు. మీడియా అనేది నిజాన్ని నిర్భ యంగా చూపగలిగేదని అప్పుడే నిజమైన రాజ్యాంగం అమల వుతుందని, మీడియా వారికే స్వేచ్ఛ స్వతంత్రం లేనప్పుడు సామాన్య పౌరులకు స్వేచ్ఛ ఎక్కడ ఉంటుందని సమాజం పట్ల చిత్తశుద్ధి అంకితభావం లేనప్పుడు ప్రజా జీవితంలో కొనసాగే హక్కు ఏ నాయకుడికి లేదని అలాంటి వారు రాజకీయాలకు పనికి రారని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి రూరల్ పార్టీ ప్రెసిడెంట్ డి ఎ ఎన్ రాజు , మాజీ జెడ్ పి టి సి సరగడ అప్పారావు, భీమిలి నియోజకవర్గ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ పతివాడ రాంబాబు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్ ,1వార్డ్ యూత్ ప్రెసిడెంట్ గరే సదానంద తదితర నాయకులు పాల్గొన్నారు.

# అప్పన్న హుండీ లెక్కింపు

# 1 కోటి 39 లక్షల 99వేల ఆదాయం



సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో హుండీ ల లెక్కింపు కార్యక్రమం మంగళవారం నాడు ఆలయ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టారు భక్తులు స్వామికి 20రోజులకు గాను నగదు రూపంలో 1కోటి 39 లక్షల 99 వేల 957 రూపాయలు సమర్పించ గా బంగారం 0.059. 500 గ్రాములు వెండి 14 కేజీ ల 200 గ్రాములు పలు దేశాలకు చెందిన కరెన్సీ భక్తులు సమర్పించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు స్వచ్ఛంద సేవ సభ్యులు ట్రస్టు బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒటియస్ పథకం - నిరుపేదల పాలిట గొప్పవరం

**పరవాడ వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు**



పరవాడ (విజయభాను న్యూస్): జగనన్న సంపూర్ణగృహ హక్కు (ఒటియస్ )పథకం ద్వారా సుమారు 77మందికి పట్టాలు పంపిణీ చేసామనీ పరవాడ వైస్ ఎంపిపి బూసఅప్పలరాజు తెలియపరిచారు. మంగళవారం అయన పరవాడ మండలం వాడచీపురుపల్లి పంచాయితీలో సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన ఒటియస్ పట్టాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరవాడ వైస్ ఎంపిపి బూస అప్పల రాజు హజరై అయన చేతులు మీదగా లబ్ది దారులు పట్టాలు పంపిణీ చేసారు. అనంతరము అయన మాట్లడుతూ ఏటియస్ పథకం నిరుపేదలు పాలిటగొప్పవరమనీ అన్నారు.జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని వాలెంటర్లీ ద్వారా లబ్ది దారులు అందరికీ అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమనీ తెలిపారు. ఈకార్యక్రమంలో మురళీధర్ పట్నాయక్, వాలంటీర్లు తథితర్లు పాల్గోన్నారు.

# వి.ఎల్.ఎల్‌పురంలో ఘనంగా బోయిమాంబ పండుగ

**అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్ కల్పనా రాజశేఖర్**

పరవాడ (విజయభాను న్యూస్): పరవాడ మండలం పి బోనంగి శివారు వి ఎల్ ఎల్ పురం గ్రామంలో కొలువై ఉన్న భక్తుల పాలిట కొంగుబంగారం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బోయి మాంబ అమ్మవారి పండగ మంగళవారం గ్రామ ప్రజలు మరియు భక్తులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిపించారు. పండగ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని రకరకాల పువ్వులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తెల్లవారి నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చి చీర చారెలు, పసుపు ,కుంకుమ సమర్పించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. సాయంత్రం పురవీధుల్లో కోలాటాలు బాణాసంచా కాల్పులతో ఊరేగింపు ఉత్సవాన్ని నిర్వహించనున్నారు.

**విడిఎఫ్‌ఏ వారి ఆధ్వర్యంలో 35వవార్డు పరిధిలో**


# చిన్నారులకు ఫుట్‌బాల్ పంపిణీ




విశాఖపట్నం, (విజయ భాను న్యూస్) : 35 వ వార్డు పరిధిలో వేసవి క్రీడా శిబిరాల్లో భాగంగా చిన్నారులకు ఫుట్బాల్ పంపిణీ విడిఎఫ్ఏ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విల్లూరు భాస్కర రావు హాజరవడం జరిగింది.

భాస్కర రావు చేతుల మీదుగా చిన్నారులకు ఫుట్బాల్ పంపిణీ చేసి రాబోయే రోజుల్లో భారతదేశ కీర్తిని కీర్తి ప్రతిష్టలను నిలబెట్టేదంతా కూడా చిన్నారి భావి భారత చిన్నారులు అని రాబోయే రోజులన్నీ ఆటగాళ్లకు సువర్ణ రోజులని ఆటగాళ్లు అందరికీ కూడా ఉన్నత స్థానాల కి వెళ్లాలని మనస్ఫూర్తిగా కోరు కుంటూ చిన్నారులను గుర్తించి ఫుట్బాల్ పంపిణీ చేసిన ఫౌండేషన్ వారిని విడిఎఫ్ఏ ప్రతినిధులను అభినందిస్తూ అలాగే సీనియర్ ఫుట్బాల్ ఆటగాళ్లు ను అలాగే ప్రతి ఒక్కరిని కూడా అభినందిస్తూ రాబోయే రోజుల్లో నా వంతు సహాయ సహకారాలు అందించడం ఎప్పుడూ ముందు ఉంటానని తెలియజేశారు. సదా మీ సేవలో సోదరుడు మీ సేవకుడు విల్లూరి భాస్కరరావు 35వ వార్డ్ వైసిపి కార్పొరేటర్ జివిఎంసి.

# చిట్టి పైడితల్లి అమ్మవారును దర్శించుకున్న జడ్పీటీసి లాలం రాంబాబు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన అచ్యుతాపురంనకు కూతవేటు దూరంలో దుప్పితూరులో వెలసి యున్న శ్రీ చిట్టిపైడితల్లి అమ్మవారును మంగళవారం జడ్పీటీసి లాలం రాంబాబు దర్శించుకుని పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా జడ్పీటీసి లాలం మాట్లా డుతూ పండుగ సందర్భంగా చిట్టిపైడితల్లి అమ్మ వారును దర్శించుకున్నట్లు తేలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు , వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మనోనిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యమైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యమైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐష్టైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ వుడా చైర్మన్ ఎస్ ఏ రెహ్మాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణకుమారి.

# చెట్లు మన స్నేహితులు

**- చిత్రలేఖనం పోటీలు నిర్వహించిన గ్రీన్ క్లైమేట్ టీం**



మధురవాడ (విజయభాను న్యూస్) : చెట్లు మన స్నేహితులు అనే అంశం మీద చిత్రలేఖనం పోటీలు గ్రీన్ క్లైమేట్ టీం మంగళవారం రెవెన్యూ నగర్ మధురవాడ లో పర్యావరణం పరిరక్షణ పై అవగాహన కల్పించే నిమిత్తం నిర్వహించడం జరిగింది. ఈ పోటీ లలో బాల బాలికలు పాల్గొని పర్యావరణం పై వారి అభిప్రాయాలను తెలియ జేస్తూ వారి ఊహలకు రూపకల్పన చేసి చిత్రాలను చిత్రీకరించారు.

ఈ పోటీల్లో ప్రోత్సాహకరంగా అందరికీ బహుమతులు కూడా ప్రధానం చేస్తామని గ్రీన్ క్లైమేట్ ప్రతినిధులు, సాయి ప్రకాష్ తిరునగరి, జే వి రత్నం తెలియజేశారు.

## పోక్సో కేసులో నిందితుడికి 3 సం... జైలు శిక్ష మరియు జరిమానా

విశాఖసిటీ క్రైమ్ ( విజయ భాను న్యూస్) : ఫిర్యాది కుమార్తె బాధిత బాలిక వయసు 10 సంవత్సరాలు, ఎన్ఏడి కొత్త రోడ్, గాంధీనగర్ పోలీస్ కాలనీకి చెందిన పిల్లలతో కలిసి తేదీ 26-10-2020 న మధ్యాహ్నము 02-30 గంటల సమయములో బాధిత బాలిక ఆడుకుంటూ, ఇతర పిల్లలతో సైకిల్ తొక్కు తున్న సమయంలో నిందితుడు వై. క్రాంతి బాధిత బాలిక యొక్క ప్రైవేట్ పార్ట్స్ ను తన చేతితో ముట్టుకొని, బాలికను అక్కడ దగ్గరలో ఉన్న రైల్వే ట్రాక్ వైపు తీసుకొని వెళుతుండగా బాధిత బాలిక ఏడుస్తూ గట్టిగా కేకలు వేసేసరికి, నిందితుడు బాలికను వదిలి పారిపోతుండగా, అదే ప్రాంతానికి చెందిన జోసెఫ్ అనే వ్యక్తి నిందితుడిని పట్టుకొనగా, నిందితుడు అతని వద్దనుండి విడిపించుకుని పారిపోయినట్లుగా, ఫిర్యాది కుమార్తె అయిన ఆదిత్య బాలిక ఇంటికి వచ్చి తన తల్లికి చెప్పగా, తేదీ 27-102020న బాధిత బాలిక తల్లి ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, ఎయిర్పోర్ట్ పోలీసు వారు నిందితుడైన వై. క్రాంతి తండ్రి అబ్రహం వయసు 33 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, స్వగ్రామం: కోట పాడు గ్రామం, రంగంపేట మండలం, ఈస్ట్ గోదావరి జిల్లా ప్రస్తుత నివాసం కేరాఫ్ నాయుడు సమోసా కంపెనీ, బుచ్చి రాజుపాలెం విశాఖపట్నంను అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచినారు. గౌరవ కోర్టు కేసు యొక్క పూర్వా పరాలు విచారించి, నిందితుడైన వై. క్రాంతి ని ముద్దాయిగా నిర్ణయించి, ముద్దాయికి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు 100 రూపాయలు జరిమానా విధించి, జరిమానా చెల్లించలేని ఎడల అదనముగా నెల రోజుల సాధారణ జైలు శిక్ష విధించడం అయినది.

## కవి సమయం

### మనసు మాట వినదు

మనసుపై ఆధిపత్యం సాధించినవాడే విజయుడు
మానసిక చిత్తవృత్తులను నిరోధించటమే మహారాజయోగం
మనిషి నడవడిక మనసుపై ఆధారం
మనసే మనిషికి మకుటంలేని మహారాజు
స్పందించటం మనసు లక్షణం
నిలకడలేనితనం దీని దుర్గుణం
విసుగు, విరామం లేకుండా అవిశ్రాంతంగా
ఊసరవెల్లిలా దేహాన్ని, రూపాన్ని,
బుద్ధిని బట్టి లక్షణాలను మార్చుకుంటుంది
మనసు అనురక్తికి అంతు లేదు
మనిషిని కీలుబొమ్మను చేసి ఆడిస్తుంది
మనసుకు అభ్యాసాన్ని అలవరిస్తే,
దివ్యత్వాన్ని అందిస్తుంది
మనసుతోనే పరమాత్మను చూడగలం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : వైశాఖ ; తిథి : విదియ ఉ.5.43 తదియ తె.3.16, జ్యేష్ఠ ఉ.11.11; సా.వ.6.37ల 8.07 | బుధవారం 18-05-2022

a **మేషం** : కుటుంబ సమస్యలు, ఆర్థిక వ్యవహారాల పట్ల శ్రద్ధ వహిస్తారు. బ్యాంకు వ్యవహారాల్లో ధనం పట్ల, అపరిచితులతో మెళకువ అవసరం. కోల్పోయిన అవకాశం, వస్తువులు చేజిక్కించుకుంటారు. b **వృషభం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. రాజకీయనాయకులకు ప్రయా ణాల్లో మెళకువ అవసరం. బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. ఆపద సమయంలో సన్నిహితులు అండగా నిలుస్తారు. ఆహార వ్యవహారాల్లో మెళ కువ అవసరం. సోదరీ, సోదరుల మధ్య అనురాగ వాత్సల్యాలు పొంద గలవు. c **మిథునం:** వైద్యులకు శస్త్ర చికిత్స చేయునప్పుడు ఏకాగ్రత అవ సరం. ఆలయ సందర్శనాలలో ఇబ్బం దులను ఎదుర్కొంటారు. నిరుద్యోగులకు ప్రముఖుల సహకారంతో సదవకాశాలు లభిస్తాయి. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. విద్యార్థులు ప్రేమ వ్యవహా రాలకు దూరంగా ఉండ టం మంచిది. d **కర్కాటకం** : ఖర్చులు పెరిగినా ఆర్థిక సంతృప్తి, ప్రయోజనం పొందుతారు. నిరు ద్యోగులకు ఇంటర్వ్యూ సమాచారం అందుతుంది. స్త్రీలకు ప్రతి విషయంలో ఓర్పు , నేర్పు అవసరమని గమనించండి. రాజకీయ రంగాల్లో వారు ప్రత్య ర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. e **సింహం** : ఉద్యోగస్తులకు విధి నిర్వహణలో మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. వస్త్ర, బంగారం, ఫ్యాన్సీ, మందులు, స్వీట్ షాపు వ్యాపారులకు పురోభివృద్ధి. విద్యార్థులకు అనుకోని చికాకులు ఎదురవుతాయి. రాజకీయాల్లో వారికి కార్యకర్తల వల్ల ఇబ్బందులు తప్పవు. ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. f **కన్య** : మిత్రుల సహాయ సహకారాలు అందించడం వలన కొన్ని సమస్యలకు పరిష్కారమార్గం కానరాగలదు. ఇతరుల కారణంగా మీ పనులు, కార్యక్రమాలు వాయిదా పడటంతో నిరుత్సాహం తప్పదు. మీ మాటకు కుటుంబంలో విలువ పెరుగుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు చోటుచేసు కుంటాయి. g **తుల** : వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. పత్రికా, ప్రైవేట్ రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. బంధువుల రాకతో మానసిక ఆందోళన తప్పదు. స్త్రీలకు పనివారలతో ఒత్తిడి, చికాకులు ఎదు ర్కొంటారు. h **వృశ్చికం** : ఆపరిష్కృతమై మీ సమ స్యలు పరిష్కార దిశగా పయ నిస్తాయి. రాబడికి మించి ఖర్చులు అధికమ వుతాయి. ప్రము ఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. సాంఘిక కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. శ్రీవారు, శ్రీమతి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించే పరిణామాలు ఎదుర్కొంటారు. i **ధనుస్సు** :ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఉద్యోగస్తులు పై అధికారులకు వివరణ ఇచ్చు కోవలసిన పరిస్థితులు నెలకొంటాయి. పెద్దల సలహాలను పాటించి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. వ్యాపారాభివృద్ధికి చేయు కృషి సత్ఫలితాలను ఇస్తుంది. ధనం చేతిలో నిలబడటం కష్టం కావచ్చు. j **మకరం** :ఉపాధ్యా యులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. వాతా వరణంలోని మార్పులు వల్ల మీ పనులు వాయిదా పడతాయి. పని పట్ల మరింత శ్రద్ధ, ఏకా గ్రత అవసరం. స్త్రీలకు అలం కారాలు, విలాసవస్తువుల పట్ల మక్కువ పెరుగుతుంది. మీ కళత్ర మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికి బాగా శ్రమిస్తారు. k **కుంభం** : కొత్త అనుభవం ఎదురై నందుకు ఆనందించండి, వాహనం అమర్చుకోవాలనే మీ కోరిక నెరవేరు తుంది. విద్యార్థులకు మిత్ర బృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. L **మీనం** : వ్యాపా రాలు మరింతగా పుంజు కుంటాయి. గృహానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో పునారాలోచన మంచిది.


# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామ చంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమాన మైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# కాలువలను నిర్మాణానికి చర్యలు తీసుకోండి

## జోన్-6 కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన పూర్ణ



పరవాడ (విజయభాను న్యూస్) : స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో బాగంగా 79వ వార్డు గాజువాక నియోజకవర్గ పరిధిలో వేపచెట్టు జంక్షన్ నుంచి శనివాడ వెళ్ళే రోడ్ పూర్తి స్థాయిలో, షిర్డీసాయి నగర్,ఎస్ ఆర్ బృందా వనం అపార్ట్మెంట్ నుంచి 60 అడుగులరోడ్ కి ఇరుపక్కలా ఉన్న కాలు వలు త్వరలో నిర్మాణం చేపట్టడానికి ఎల క్ట్రికల్ పోల్స్, జియో పోల్స్,అడ్డుగా ఉన్నా యని ఎంఎల్ఏ నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి దృష్టికి 79వ వార్డ్ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూర్ణ లిఖిత పూర్వకంగా తీసుకొని వెళ్ళగా వెంటనే దీనిపై చర్యలు తీసుకునే విధంగా జోనల్ కమిషనర్ జోన్-6 శ్రీధర్ కి లెటర్ రాయడం జరి గింది. ఆ లెటర్ ని మంగళవారం జోనల్ కమి షనర్ కి పూర్ణ అందజేసారు.

దీనిపై వెంటనే జోనల్ కమిషనర్ శ్రీధర్ స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని...

79వ వార్డు వైసిపి నాయకులు పూర్ణ తెలియపరిచారు.

# ప్రజల జీవితాల్లో గుదిబండగా మారిన వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం

## తెలుగుదేశం పార్టీ మండల నాయకులు




అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం పెదబిడ్డ పంచాయితి కంటిపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పిలుపు మేరకు మండల అధ్యక్షుడు బుజ్జిబాబు అధ్వ ర్యంలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి కూలీలతో జరిగిన బాదుడే బాదుడు కార్య క్రమంలో ఉపాధి కూలీలకు ఉద్దేశించి మండల అధ్యక్షుడు బుజ్జిబాబు మాట్లా డుతూ రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం ప్రజలకు భారంగా మారిందని ఉపాధి హామీ పథకంలో పని చేసిన డబ్బులు కూలీల ఖాతాలో జమ కానీ పరిస్తితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని అదే గ్రామంలో అభివృద్ది కుంటుపడిందని ఎక్కడ చూసినా అరాచ కాలే ప్రభుత్వం ఏర్పడి ఒక్క రోడ్డు మంజూరు చేసిన దాఖలాలు లేవని గతంలో మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహ నిర్మాణనికి సంబందించి బిల్లు చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అదే విధంగా పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేసిన పాపాన పోలేదని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని బస్సు ఛార్జీలు పెంచారు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటే విధంగా పెంచిన దుస్థితి నెలకొందనీ పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అదే విధంగా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకావాలని సభ్యత్వం తీసుకున్న వ్యక్తి మరణించిన తరవాత కుటుంబ సభ్యులకు రెండు లక్షలు పరిహారం తెలుగుదేశం పార్టీ అందిస్తుందని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనందరి మీద ఉందని కాబట్టి ప్రతి ఒక కార్యకర్త కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజ్జిబాబు,టీడిపి మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్,టీడిపి జిల్లా కార్యవర్గ సభ్యులు మోస్య జోగులు టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరణకు

# కార్పొరేటర్ రౌతు శ్రీను కృషి



పరవాడ (విజయభాను న్యూస్) : జివిఎంసి 79 వ వార్డు పరిధి లంకెలపాలెం బ్రిడ్జి పై జివిఎంసి పరికరాలతో క్లీన్ చేయడం జరిగినది .ఈ కార్యక్రమం వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాసురావుదగ్గర ఉండిక్లీన్ చేయించారు .ఎక్కువ గా టు వీలర్స్ స్కిడ్ అయి పడిపోవడం జరుగుచున్నది అన్నారు.ఈ సమస్య మన కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పరిష్కరించారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిటీ క్రైమ్ ఎ.డి.సి.పి.డి.గంగాధరం కి మాల మహానాడు అభినందనలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం సిటీ క్రైమ్ ఏడీసీపీగా చార్జ్ తీసుకున్న .కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ దురతాటి గంగాధరం గారిని గౌరవప్రధంగా కలసి అభినందనలు తెలియచేసిన మాల మహానాడు అధికార ప్రతినిధి మాదాసు చరేంద్ర ఈ సందర్భంగా చారి చంద్ర మాట్లాడుతూ గతంలో గుంటూరులో సిటీ క్రైమ్ ఏడీసీపీగా గంగాధరం గారి పోలీస్ శాఖలో అనేకమైన విధులు నిర్వహించారని బడుగు బలహీనవర్గాల కు సంబంధించి వారి పై జరిగే దారుణాలకు దాడులకు చట్టపరమైన చర్యలు తీసుకొని తగు న్యాయం చేశారని ఇటువంటి మంచి అధికారి మన విశాఖపట్టణానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని విశాఖ ప్రజలకు కుడా మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం ఎ.డి.సి.పి.ని దుసల్వాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు వేతనాలు సక్రమంగా చెల్లించాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ (విజయభాను న్యూస్) మండలం లోని చొంపీ గ్రామంలో మంగళవారం పర్యటించిన సిఐటియు నాయకులు ఉమామహేశ్వరరావు ఉపాధిహామీ కూలీల తో మాట్లాడారు సిఐటియు జిల్లా కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు వేతనాలు సక్రమంగా చెల్లించాలి 200 రోజులుపని కల్పించి రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని రెండు పూటల పనిదినాలు రద్దు చేయాలని పాత పద్ధతిలోనే కొనసాగించాలని పని ప్రదేశంలో టెంటు మంచినీరు మజ్జిగ మెడికల్ కిట్టు పరికరాలు తట్టలు పార గునపం పంపిణీ చేయాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగ డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న పంచాయతీ నాయకులు నాగేంద్ర కూలీలు పి చిరంజీవి శ్రీనివాసరావు పి భాస్కరరావు ఎస్ తుల బి అరుణ ఎస్ అరుణ తదితరులు కూలీలు పాల్గొన్నారు.


# చిమిడిపల్లి గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పూర్తి విచారణ జరిపే వరకు గోడ నిలుపుదల

## ఎమ్.వెంకట వరప్రసాద్, తహసీల్దార్ అనంతగిరి



అనంతగిరి (విజయబాను న్యూస్) : బీంపోలు పంచాయితీ చిమిడిపల్లి గ్రామస్తులు గతంలో పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారివారికి పిర్యాదు చేసియున్నారు,మరల చిమిడి పిల్లి గ్రామస్తులు గోడ కడుతున్నారని అనంతగిరి తహసీల్దార్ వెంకటవరప్రసాద్ కు ఫిర్యాదు ఇచ్చిన పిమ్మట చిమిడి పల్లి లో గోడ కడుతున్న భూమిలో మండలతహసీల్దార్ ఎమ్,వెంకట వరప్రసాద్ ఆదేశాలమేరకు వీఆర్వో,నందు, వీఆర్ఏ, దేముడమ్మ గోడకట్టుట నిలుపుదల చేసి యున్నారు.

# వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య



యానాం (విజయభాను న్యూస్) : గాజుల వీధిలో ముమ్మిడి ప్రసాద్ (40) మంగళవారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు పోలీసుల కథనం ప్రకారం మృతుడు ప్రసాద్ ఐ పోలవరం మండలం జి.మూలపోలం ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నాడని అయితే సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కి తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని యానం ప్రభుత్వా సుపత్రిలో భద్ర పరిచారు సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వంతెన నిర్మాణం ఎప్పుడూ...?

# ప్రజలు కష్టాలు తీరే దెప్పుడు?

## సొంతంగా గ్రామస్తులు అందరూ కలసి రాళ్ళ తో నిర్మాణం



రామచంద్రపురం గోస్తనీ నది పై గ్రామస్తులు శ్రమదానం తో రాల్లు వేసి రహదారి నిర్మించుకుంటున్నచిత్రం

అనంతగిరి (విజయభాను న్యూస్) : చినుకు పడితే గోస్తాని నది పొంగి ప్రవాహం ఎక్కువ అవడం తో గిరిజన ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు భీంపోలు పంచాయతీ లో రామచంద్ర పురం గ్రామ ప్రజలు నిత్యావసర సరుకులు మొదలు కొని అత్యవసర పరిస్థితి లు ఏర్పడిన భయట ప్రపంచానికి వెల్లే పరిస్థితి లేదు, తుఫాన్న వచ్చినప్పుడు నదీ ప్రహం పది రోజు లు వరకు తగ్గే పరిస్థితి ఉండదు,అ సమయంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన వెళ్లలేని పరిస్థితి, అలాంటి సమయంలో కొంతమంది ప్రజలు ఆరోగ్యం బాగోలేక పోయినా ఆరోగ్యానికే కాదు రెండు వెల్లే పరిస్తితి ఉండదు ఇలాంటి పరిస్థితి లో ఎంతోమంది చనిపోయారు,ఎన్నో సార్లు అధికారులు, నాయకులు కి దరఖాస్తు లు ఇవ్వడం జరుగింది, గతంలో కిడారి సర్వే శ్వరరావు శాసనసభ్యులు గా ఉన్నకాలంలో మాగ్రామంవచ్చి రామచంద్ర పురం నదిపై వంతెన మంజూరు చేయిస్తానని చెప్పి వంతెన మంజూరు చేయించారు తరువాత కాలంలో వంతెన పనులు చేయడానికి కాంట్రాక్టర్ ముందుకురాక పనిఆగిపోయినది అప్పటి నుంచి రామచంద్రపురం గ్రామస్తు లు సొంతంగా రాళ్లు వేసి నడవడానికి రహదారి చేస్తున్నాం అని ప్రజలు తెలిపారు, రామ చంద్రపురం గ్రామం లో పాఠశాల ఉంది. వర్షం పడితే స్కూల్ ఉపాధ్యా యుడు వచ్చే పరిస్థితి ఉండదు, బాలింత లు, గర్భిణీ లు చాలా ఇబ్బంది పడు తున్నారు, దయచేసి మా కు వంతెన నిర్మాణం చేపట్టాలి అని లేని యడల జిల్లా కేంద్రం లో పెద్ద ఎత్తున ధర్నా కార్య క్రమం చేపడతామని ప్రజలు తెలియజేశారు.

# రక్షణ గోడను పరిశీలన

## అనంతగిరి తహసీల్దార్ ఎమ్.వెంకట వరప్రసాద్



అనంతగిరి (విజయభాను న్యూస్) : గతంలో అనంతగిరి ఎలక్ట్రికల్ విద్యుత్ సబ్ స్టేషన్ వీధి దగ్గర వేసిన రోడ్ వలన క్రింద ఉన్న ఇండ్లకు ప్రమాదం ఉన్నందున వీధిలో ఉన్న ప్రజలు తహసీల్దారువారికి ఫిర్యాదు చేయగా తక్షణమే రక్షణ గోడకట్టవలెనని తహశీల్దార్ అదేశము లతో అక్కడ నిర్మించు చున్న రక్షణ గోడను పరిశీలించిన అనంతగిరి తహసీల్దార్,ఎమ్, వెంకట వరప్ర సాద్, ఈకార్యక్రమంలో మండల అర్ ఐ, సింహాచలం,మండల సర్వేయర్,శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారంకై ప్రజా ఎజెండాలు ప్రతిపాదన

**-డా.బి గంగారావు, సిపిఎంఫ్లోర్‌లీడర్**

విశాఖపట్నం : మే26న జరగబోయే కౌన్సిల్ సమావేశంలో అగనంపూడి వద్ద టోల్‌గేట్‌ను తొలగించాలని, సిఎఫ్ఎంఎస్ నుండి బయటపడుటకు,జివిఎంసి విధించిన చెత్తపై యూజర్ ఛార్జీలుపై, ఆస్తి పన్ను మరియు పెనాల్టీలపై గాజువాక హౌస్ కమిటీ క్రమబద్ధీకరణ ప్రతి వార్డుకి కనీసం 2 కోట్లు మంజూరు కొరకు ఎజెండాగా పెట్టవలసిందిగా ప్రతిపాదన చేస్తూ మేయర్‌కి సిపిఎం ఫ్లోర్‌లీడర్, డా.బి గంగారావు మెమోరాండంను ఇవ్వడం జరిగింది.

## రోడ్లు మంచి నీరు ఇతర సమస్యలపై

# ఇరువురు జడ్పీటీసీలు పర్యటన



అనంతగిరి(విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం, హుకుంపేట మండలాల సరిహద్దు గ్రామాల్లో అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు, హుకుంపేట జడ్పీటీసీ రేగం.మత్స్యలింగం ఇరువురు జడ్పీటీసీ లు పర్యటించి రోడ్లు మంచి నీరు ఇతర సమస్యలపై చర్చించడం జరిగింది. అనంతగిరి విజయభాను న్యూస్. ఈసందర్భంగా అనంతగిరి, హుకుంపేట జడ్పీటీసీ లు దీసరి.గంగరాజు, రేగం. మత్స్యలింగం ,హుకుంపేట వైస్-ఎంపిపి సుడిపల్లి.కొండలరావు లు మాట్లాడుతూ హుకుంపేట మండలం భూర్జ పంచాయతీ ఎగువసల్తంగి,దిగువ సల్తంగి, సొంటరిపాడు, సుల్లిపకన్ గ్రామల ప్రజలకు సుల్లిపకన్ గ్రామం నుండి అనంతగిరి మండలం వాలాసి పంచాయతీకి రోడ్డు అనుసంధానం చెయ్యాలని అత్య వసరాలకు నిత్యావసర సరుకులకు అనంతగిరి మండలం వైపు డముకు సంతకి నిత్యం వెల్ల వలసి ఉంటుంది. ఆరోగ్య రీత్యా లంగుపర్తి పి.హెచ్.సి కి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్ళడం జరుగుతుంది. వాలాసి కి రోడ్డు లేకపోవడంతో డోలీ మొతలే శరణ్యం అవుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు.ఇరువురు జడ్పీటీసీ లు రోడ్డు మంజూరు చెయిస్తా మని హామీ ఇవ్వ డం జరిగింది.

ఈ కార్యక్రమంలో హుకుంపేట వైస్-ఎంపిపి సుడిపల్లి.కొండలరావు,వేంగడ మాజీ సర్పంచ్ సివేరి. కొండలరావు, పాంగి. రవీంద్ర గ్రామస్తులు మజ్జి.చంద్రన్న, చిట్టం.గానన్న, తొరొంబ.గణేష్ బొండం.పొట్టిబాబు,రాప్ప.అప్పలస్వామి,దీసరి. రాము, గోపాలరావు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు




భీమునిపట్నం (విజయభాను న్యూస్) : వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే భీమిలి జోన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు భీమిలి అధికారులకు సూచించారు. భీమిలి జోన్ ప్రజలకు తాగునీటిని అందించేందుకు తాటిపూడి రిజర్వాయర్ నుండి విడుదల అయ్యే నీటిని, గోస్తనీ నది ద్వారా వచ్చే నీటిని నిల్వ చేయుటకు పద్మనాభం మండలం సామయ్య వలస, భీమిలి మండలం టి. నగరపాలెం వద్ద స్టోరేజ్ పోయింట్స్ ఏర్పాటు చేశారని అన్నారు. గోస్తనీ నది ద్వారా వచ్చే నీటికి అడ్డుకట్ట వేసేందుకు 3 లక్షల రూపాయలతో ఇసుక బస్తాలను వేశారని, ఎంత ప్రయత్నం చేసినా గోస్తనీ నదిలో నీటి నిల్వలు అడగంటడంతో నీటి ఎద్దడి సమస్య వచ్చే ప్రమాదం ఉందని గంటా నూకరాజు అన్నారు. భీమిలి పరిసర ప్రాంత ప్రజలకు 2 మిలియన్ గ్యాలన్ల నీరు ప్రతీ రోజు అవసరం ఉండగా ఇప్పుడు అతి కష్టం మీద 1.4 మిలియన్ గ్యాలన్ల నీటిని విడుదల చేస్తున్నారని అన్నారు.

భీమిలి జోన్లో 7,204 వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు, 38 పబ్లిక్ కనెక్షన్లు, 718 గొట్టపు బావులు ఉన్నాయని అన్నారు. అదేవిదంగా పైలెట్ వాటర్ పథకాలు ఎగువపేట, కృష్ణా కోలనీ, తోటవీధి, రెల్లివీధి మరియు సంగివలసలో ఉన్నాయని చెప్పారు. తగరపువలస, చిట్టీవలస, భీమిలి తదితర ప్రాంతాల్లో నీటి నిల్వ కేంద్రాలు ఉన్నప్పటికీ ప్రజలకు అవసరమైన నీటిని అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అదేవిధంగా భీమిలి ప్రజల దాహార్తిని తీర్చేందుకు 9 మోటర్ బావులు, 2 మోటర్ బోర్లు ఉన్నాయని చెప్పారు. అందులో 3 బావులు పూర్తిగా పాడై వృధాగా ఉన్నాయి, నీటి వనరులు సక్రమంగా లేనప్పుడు ఎన్ని బావులు, బోర్లు ఉన్నా వృధా అవుతుందని అన్నారు. భీమిలి మున్సిపాలిటీగా ఉండేటప్పుడు 2008వ సంవత్సరంలో ఇంటింటికి కుళాయి కనెక్షన్ కోసం 17 కోట్ల రూపాయలతో పైప్ లైన్ వేశారని . తరచూ రిపేర్లు కావడం, కులాయిలు ద్వారా నీటి సరఫరా లేనిరోజు టాంకుల ద్వారా మంచినీటిని సప్లై చేస్తున్నప్పటికి మంచినీటి కొరత తీవ్రంగా ఉందని గంటా నూకరాజు అన్నారు.గోస్తనీ నది ద్వారా విడుదల అయ్యే నీటిని వృధా కానివ్వకుండా రెండు లేక మూడు చెక్ డ్యామ్ లు నిర్మించి నట్లయితే వాటర్ స్టోరేజ్ పుష్కలంగా ఉంటుందని, వేసవిలో కూడా ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా గోస్తనీ నదిలో నీటిని దివిస్ కంపెనీ వారు పైపు లైన్ ద్వారా అంచనాకు మించి వాడటం వలన సమస్య వస్తుందని, దివిస్ ని నిలువరించినట్ల యితే ఎట్టి పరిస్థితుల్లో సమస్య వచ్చే అవకాశం లేదని అన్నారు.

గోదావరి జలాలు విశాఖపట్నం ఎండాడ వరకు వచ్చాయని, ఐ. ఎన్. ఎస్. కళింగ కూడా గోదావరి జలాలను వినియోగిస్తుందని అన్నారు. భీమిలి జోన్ కూడా జీవిఎంసీ లో ఉండటం వలన విశాఖ నుండి గోదావరి జలాలు పైపు లైన్ ద్వారా తీసుకొచ్చి నట్లయితే నీటి సమస్య పరిష్కారం అయ్యే అవ కాశం ఉందని చెప్పారు.అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గంటా నూకరాజు సూచించారు.

# వ్యాపార, రాజకీయాలతోనే కాదు..

నెల్లూరు: బీసీ కోటాలో వైఎస్సార్‌సీపీ తరపున అభ్యర్థిగా రాజ్యసభకు ఎంపికయ్యారు బీద మస్తాన్ రావు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వ్యాపారంలో ఎదిగి.. తిరిగి రాజకీయాలతోనే రాణిస్తున్నారాయన. ప్రముఖ వ్యాపారవేత్త, వైఎస్సార్‌సీపీ నేత బీద మస్తాన్‌రావు.. జులై 2, 1958లో పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు మండలం ఇస్కపల్లి గ్రామంలో జన్మించారు. విద్యార్హత.. బీకాం, సీఏ(ఇంటర్). బీసీ యాదవ కమ్యూనిటీకి చెందిన వ్యక్తి. స్థానికంగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం ఈయనది. రాజకీయాలు, వ్యాపారాలతో పాటు సామాజిక సేవ, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలతోనూ గుర్తింపు దక్కించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల పనితీరును పరిశీలిస్తున్నారు బీద మస్తాన్‌రావు. విద్య పూర్తయ్యాక.. చెన్నైలో ఓ ప్రముఖ హొటల్ గ్రూప్‌నకు ఫైనాన్షియల్ మేనేజర్‌గా పని చేసిన బీద మస్తాన్‌రావు.. అనతి కాలంలోనే ఆక్వా రంగంలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టి.. బోగోల్ మండలం జెడ్‌పీటీసీ సభ్యుడిగా మొదలుపెట్టి.. ఎమ్మెల్యేగానూ పని చేశారు. బీసీ సంక్షేమ కమిటీ సభ్యుడిగా, కార్మిక, పరిశ్రమల, ఉపాధి శిక్షణ,



పర్యాటక, సాంకేతిక సమాచార విభాగాల స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గానూ పనిచేశారు. 2019లో నెల్లూరు లోక్ సభ స్థానానికి పోటీ చేశారు కూడా. 2014 నుంచి 19 మధ్య క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ అడ్వైజరీ మెంబర్‌గానూ పనిచేశారు.

# జాబ్ క్యాలెండర్ ప్రకటించే వరకు పోరాటం'

విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.35లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు చేయలేదని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధి లభించక నిరుద్యోగ యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నా రన్నారు. జాబ్ క్యాలెండరు ప్రకటించే వరకు తెలుగు యువత పోరు సాగిస్తుందన్నారు.



చంద్రబాబు పాలనలో విశాఖ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.

# పెద్దల సభలో బీసీలకు పెద్ద పీట

**మొదటి పేజీ తరువాయి**

సీఎం వైయస్ జగన్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

మరోసారి పార్టీ రాజ్యసభ సభ్యుల పేర్లు చెబుతున్నాము.

1- విజయసాయిరెడ్డి, 2- ఆర్.కృష్ణయ్య, 3- ఎస్.నిరంజన్‌రెడ్డి, 4- బీదం మస్తాన్‌రావు. ఇక్కడ తెలంగాణ, ఆంధ్ర అన్న ప్రస్తావన రాదు. బలహీన వర్గాలకు ఏ విధంగా అవకాశం ఇస్తున్నాం అనేదే ముఖ్యం. బీసీలకు సంబంధించి ఆర్.కృష్ణయ్య జాతీయ నాయకుడిగా ఉన్నారు. ఆయనకు ఈ అవకాశం ఇచ్చి, బీసీలకు మా పార్టీ ఏ విధంగా ప్రాధాన్యం ఇస్తుందన్న విషయాన్ని సీఎం చేతల్లో చూపారు. ఇక నిరంజన్‌రెడ్డి సీనియర్ లాయర్. ఆయన సుప్రీంకోర్టు న్యాయవాది. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు. బ్యాక్‌బోన్ క్లాస్ అని నమ్మిన సీఎం వైయస్ జగన్, ఆచరణలో చేసి చూపుతున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆయన దీన్నే అమలు చేస్తున్నారు. స్థానిక ఎన్నికలు మొదలు రాజ్యసభ ఎన్నికల వరకు అన్నింటా బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్. ఏ ఎన్నికలో అయినా జగన్ బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇవాళ కూడా రాజ్యసభ అభ్యర్థులుగా నలుగురిలో ఇద్దరు బీసీలకు ఇచ్చారు. నిజం చెప్పాలంటే సాక్షాత్తూ ఒక బీసీ సీఎంగా ఉన్నప్పటికీ, ఈ విధంగా నిర్ణయం తీసుకునే వారు కాదేమో. కానీ సీఎం వైయస్ జగన్ బీసీలకు ఆ స్థాయిలో ప్రాధాన్యం ఇస్తున్నారు. రాజకీయంగా తగిన గుర్తింపు, పదవులు ఇస్తున్నారు. సీఎంగారు ఎంపిక చేసిన ఆర్.కృష్ణయ్య తన జీవితమంతా బీసీల కోసం నిలబడ్డారు. వారి సమస్యలపై పోరాడారు. బీసీలందరికీ ఒక గుర్తుగా నిల్చారు. కాబట్టి అలాంటి వారిని అత్యున్నత సభలో కూర్చోబెడితే, బీసీల పక్షాన ఆయన గళం చక్కగా వినిపిస్తారని సీఎంగారు ఈ నిర్ణయం తీసుకున్నారు.

- బీసీల పార్టీ అని చెప్పుకుంటూ, కేవలం ప్రచారానికే పరిమితం అయిన తెలుగుదేశం పార్టీ, వారికి ఇస్త్రీ పెట్టెలు, ఏవో పనికిరాని పనిముట్లు ఇచ్చి ఊర్కుంది. అంతేతప్ప బీసీలకు చంద్రబాబు చేసిందేమీ లేదు. గతంలో కూడా వైయస్సార్‌సీపీ ఇద్దరు బీసీలు మోపిదేవి వెంకటరమణ, పిల్లి సుభాష్‌చంద్రబోస్‌కు రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇచ్చారు. ఆయన ఆ విధంగా బీసీల పట్ల తన చిత్తశుద్ధి చూపారు. అలాగే మహిళలకు కూడా అవకాశం ఉన్న చోట, భవిష్యత్తులో తగిన ప్రాధాన్యం కల్పిస్తారు. ఇంకా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కూడా సీఎం వైయస్ జగన్ అవకాశం ఉన్న చోట పదవులు ఇస్తారు. ఆ విధంగా బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మహిళలు, మైనారిటీలకు రాజకీయంగా తగిన ప్రాతినిథ్యం కల్పిస్తారు. ఈ మూడేళ్లలో చేసిన అన్ని నామినేటెడ్ పోస్టుల్లో.. చివరకు దేవాలయాల బోర్డుల్లో కూడా ఆయా వర్గాలకు ప్రాతినిథ్యం కల్పించాం. రాజ్యసభ అభ్యర్థి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యసభకు ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. దాదాపుగా 47 సంవత్సరాలుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల గురించి, వారి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి గురించి ఆ కులాలకు పట్టి పీడిస్తున్న అమాయకత్వం గురించి, విముక్తి గురించి అనేక పోరాటాలు చేస్తూ వచ్చాను. నన్ను ఏ రాజకీయ పార్టీ గుర్తించలేకపోయింది. ఒకవేళ గుర్తించినా అవకాశం ఇవ్వడానికి భయపడ్డారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌గారు... నా యొక్క సేవ, నిబద్ధత, అంకితభావాన్ని గుర్తించి ఈ వర్గాలకు మరింత సేవ చేసేలా ఈ అవకాశాన్ని కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

- ముఖ్యమంత్రిగారు మొన్నటి మంత్రివర్గ విస్తరణలో కూడా బీసీలకు సముచిత స్థానం కల్పిస్తూ పదిమందికి అవకాశం కల్పించారు. అందరికీ కలిపి (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు) 15మందికి తన మంత్రివర్గంలో చోటు కల్పించారు. 25మంది మంత్రివర్గంలో 15మందికి స్థానం కల్పించడం చరిత్రలోనే మొట్టమొదటిసారిగా చెప్పుకోవాలి. ఉమ్మడి రాష్ట్రంలో కూడా 45,50మంది మంత్రులు ఉంటే బీసీలకు పది స్థానాలు కూడా ఇవ్వలేదు. కానీ విభజన తర్వాత, చిన్న రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి జగన్ గారు పదిమందికి మంత్రివర్గంలో చోటు కల్పించడం హర్షించదగ్గ విషయం. - ఇక పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టించారు. స్వాతంత్ర్యం వచ్చి 74ఏళ్లు అయినా ,భారతదేశ చరిత్రలో ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎవరూ అడగలేదు. కానీ జగన్ మోహన్ రెడ్డిగారు ఏకంగా రాజ్యసభలో బీసీ బిల్లు ప్రవేశపెట్టడమే కాకుండా, చట్టసభలో 50శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని, కేంద్రంలో మంత్రిత్వ శాఖ పెట్టాలని బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని, బీసీలకు అన్నిరంగాల్లో రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని పార్లమెంట్‌లో పోరాడిన ఏకైక పార్టీ వైయస్సార్ సీపీ. ఆనాడే దేశ ప్రజలంతా నివ్వెరపోయారు.



- అనేక రాష్ట్రాల్లో బీసీల నాయకత్వంలో ఉన్న రాజకీయ పార్టీలు, బీసీ ముఖ్యమంత్రులు ఉన్నా కూడా పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టే సాహసం, ధైర్యం చేయలేకపోయారు. అయితే ముఖ్యమంత్రి జగన్ గారి ఆదేశాలతో బీసీ బిల్లు పెట్టి చరిత్ర సృష్టించారు. అన్ని సామాజిక కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. వాటికి, బడ్జెట్‌లో నిధులు కేటాయించి, పాలకమండళ్లు ఏర్పాటు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్నిరంగాలలో 44శాతం వాటా కల్పించి ఈ వర్గాల నాయకత్వంతో పాటు, అధికారంలో వాటా, సాధికారత కల్పించి ఈ కులాల అభివృద్ధికి ముఖ్యమంత్రిగారు పాటుపడ్డారు. నాకు కల్పించిన అవకాశాన్ని ముఖ్యమంత్రి ఆశయాలకు తగ్గట్టుగా పేదవర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తాను. సీఎం జగన్‌గారు నా మీద ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకుంటాను.

- ఒక్క తెలంగాణలోనే నేను పోరాడలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న బీసీల అభివృద్ధి కోసం నేను పని చేస్తున్నా. చట్టసభల్లో రిజర్వేషన్లు కావాలంటే అది ఒక్క తెలంగాణకే కాదు, దేశంలో అందరి కోసం రిజర్వేషన్లు.అలానే కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని కొట్లాడుతున్నాను.

ప్రయివేట్‌రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని పోరాడుతున్నది కూడా దేశంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల కోసమే. అదేవిధంగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఈ వర్గాలు అభివృద్ధి చెందాలని జాతీయ స్థాయిలో పోరాడుతున్నాను. దీన్ని రాజకీయ కోణంలో చూడొద్దు. నిలువెత్తు నిజాలతో, నిలువెత్తు అంకితభావంతో బీసీల అభివృద్ధి కోసం పోరాడుతున్నానన్నారు.

# ఆర్.కృష్ణయ్య కు రాజ్యసభ అభ్యర్థిగా వ్యతిరేకిస్తున్నాం

## - ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): తెలంగాణ కు చెందిన ఆర్.కృష్ణయ్య కు రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించడం ఏపీ వైసిపి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్, అక్క బత్తుల గిరీష్ విశాఖపట్నంలో శాంతిపురం లో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కి వినతి పత్రం అందించారు. 2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని కదా అలాంటప్పుడు కృష్ణయ్య ఎప్పుడైనా ఏపీ నిరుద్యోగులకు హైదరాబాదులో ఉద్యోగాలలో స్థానికులుగా అవకాశం కలిగించమని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారా అని హేమంత్ ప్రశ్నించారు. తెలంగాణలోనే ఉద్యోగావకాశాలు ఏపీ ప్రజలకు కల్పించలేని కృష్ణయ్య రాజ్యసభకు వెళ్లి బీజేపీ ని ఎదిరించి ఏపీకి ప్రత్యేక హోదా,పోలవరం నిధులు,ఉత్తరాంధ్ర ,రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీలు, వాల్తేరు డివిజన్ తో కూడిన విశాఖ కేంద్రంగా పూర్తిస్థాయి రైల్వే జూన్ తేగలరా ,విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపగలరా, అని హేమంత్ నిలదీశారు .ఆంధ్రప్రదేశ్లో 175 బిసి కుల నాయకులు ఉండగా, వందలాదిమంది నిరుద్యోగ పోరాటాలు చేసినటువంటి నాయకులు ఉండగా, వీరందరినీ విడిచిపెట్టి తెలంగాణలో ఉన్న ఆర్.కృష్ణయ్య కు రాజ్యసభ కట్టబెట్టడం సరికాదని ,ముద్రగడ పద్మనాభం గారికి వివరించారు .భవిష్యత్ రాజకీయాల్లో ఏపీ నిరుద్యోగ యువత కీలక పాత్ర అని పోషిస్తారని, దీనికి ముద్రగడ మద్దతు ను కోరారు .ఏపీ నిరుద్యోగులకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు రెండు లక్షల 32 వేల ఉద్యోగాలు ప్రకటించాలని, సచివాలయ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించే వరకూ ఉద్యమ బాటను కొనసాగిస్తామని హేమంత్ ముద్రగడకి తెలియజేశారు

# జై భారత్ నగర్ లో ఇంటింటా పారిశుద్ధ్యం పై గంకల ప్రత్యేక దృష్టి

## - వార్డ్ అంతటా పారిశుధ్యం పై గంకల సుడిగాలి పర్యటన



కంచరపాలెం(విజయభాను న్యూస్) : ఉత్తర నియోజకవర్గం 48వ వార్డ్ లో 48వ వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వార్డులో గత వారం రోజులు నుంచి సుడిగాలి పర్యటన చేస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం నాడు జై భారత్ నగర్ లో సుడిగాలి పర్యటన చేసారు.ఇందులో భాగంగా పారిశుద్ధ్య సిబ్బంది చేత ఇంటింటికి వెళ్లి పారిశుధ్య సమస్యలను అడిగి తెలుసుకోని ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.దోమలు పెరగకుండా పెద్ద పెద్ద కాలువలు శుభ్రపరిచి,పిచ్చి మొక్కలు తొలగించారు . రోడ్లకు ఇరువైపులా ఉన్న కాలువలను సిబ్బంది శుభ్రం చేసి బ్లీచింగ్ జల్లించడం జరిగింది.ఈ సందర్భంగా గంకల మాట్లాడుతూ కొండవాలు ప్రాంత ప్రజల పారిశుద్ధ్య సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడకుండా చూడాలని, పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టి ఇతర గ్రామాలకు ఆదర్శంగా తీర్చి దిద్దుతామని అన్నారు.ప్రజా ఆరోగ్యం దృశ్య సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

పారిశుద్ధ్య సమస్యల పట్ల ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందకుండా చూడాలని,పారిశుధ్యం పట్ల ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని గంకల పారిశుధ్య సిబ్బందిని కోరారు . గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో తలెత్తిన్నటువంటి ఎటువంటి సమస్యనైనా పరిష్కార దిశగా తీసుకువెళ్లి పరిష్కారం చూపుతామని అన్నారు . సమస్య పై పిర్యాదు చేసిన అనతి కాలంలోనే సమస్యలపై స్పందించి సమస్య పరిష్కారం చేసినటువంటి గంకల చూపిన చొరవ పట్ల గ్రామాల్లో మహిళలు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న వైకాపా

## - గండి బాబ్జీ నాయకత్వంలో దక్షిణంలో టిడిపి రెపరెపలు
## - గ్రేటర్ విశాఖ 33 వ వార్డు వైసిపి నుంచి టీడీపీలోకి చేరికలు



విశాఖసిటీ (విజయభాను న్యూస్) : మాయమాటలతో,సాధ్యంకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని విశాఖ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధికారప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి అన్నారు.జీవీఎంసీ 33 వ వార్డు కొల్లివారి వీధి నుంచి వై ఎస్ ఆర్ సి పి నాయకురాలు కలిగొట్ల హేమలక్ష్మి తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి మరియు 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జ్ విల్లూరి తిరుమల దేవి చక్రవర్తి మరియు వార్డు అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ ఆధ్వర్యంలో,విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండి బాబ్జీ నాయకత్వంలో సుమారు 50 మంది మహిళలతో తెలుగుదేశం పార్టీలో చేరారు.వారికి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో గండిబాబ్జీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇక్కట్లను ఎదుర్కొంటు న్నారన్నారు. రాష్ట్రానికి అనుభవజ్ఞుడైన నాయకుడు అవసరమని, చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి శరణ్యమని భావించి పార్టీలో చేరిన కలిగొట్ల హేమలక్ష్మి తదితరులను అయన అభినందించారు.త్వరలో మరింతమంది పార్టీలో చేరతారని బాబ్జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్స్, కార్పొరేటర్ అభ్యర్థులు, పార్లమెంట్ కమిటీ, అనుబంధ సంఘాల వారు , వార్డు అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ని రాష్ట్ర బీసీ కన్వీనర్ మల్ల సురేంద్ర కలిసి అనకాపల్లి నియోజకవర్గం లో చెపుడుతున్న కార్యక్రమాలు గురించి వివరించడం జరిగింది. తదుపరి రాష్ట్ర బీసీ కన్వీనర్ గా నియమించునందుకు అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కు ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర వైస్ప్రెసిడెంట్ మాధంశెట్టి నీలాబాబు పాల్గొన్నారు.



మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో రాష్ట్ర బిసి సెల్ చైర్మన్ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ని రాష్ట్ర బీసీ సాధికారక సమితి కన్వీనర్ మల్ల సురేంద్ర బీసీ రాష్ట్ర కన్వీనర్ గా నియమించుందుకు ధన్యవాదములు తెలియచేయడం జరిగింది రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మాధంశెట్టి నీలాబాబు మర్యాదపూర్వంకుంగా కలవడం జరిగింది.

# దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : వివిధ ప్రతిభావంతులు అన్ని రంగాలలో రాణించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. మంగళవారం ఆమె ఛాంబర్ లో 20వ పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2022, మార్చి 28వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు జాతీయ దివ్యాంగుల ఆటలు పోటీలు కళింగ స్టేడియం, కిట్ యూనివర్సిటీ, భువనేశ్వరి లో నిర్వహించారు. ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచి, గెలిచిన వివిధ ప్రతిభావంతులకు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలిసి సన్మానించారు.

ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ, వివిధ ప్రతిభావంతులు నేడు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని క్రీడలతో పాటు, విద్యా, ఉద్యోగ రంగాలలోనూ ఎంతో ప్రతిభ కనబరుస్తున్నారని, ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు సంక్షేమ పథకాలతో పాటు ప్రతి నెల రూ. 3000లు పెన్షన్ ఇస్తుందని తెలిపారు. మన విశాఖపట్నం నుండి ఆర్. రవి, వై. సత్తిబాబు, రామకృష్ణ, ప్రతాప్ కుమార్, గౌరి నాయుడు తదితరులు జావెలిన్ త్రో, బ్యాడ్మింటన్, వీల్ చైర్ మొదలగు పోటీలలో పాల్గొని బహుమతులు సాధించారని, వారందరూ మన నగరానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని మేయర్, కమిషనర్ వారిని శాలువా కప్పి అభినందించారు. వీరందరికీ ప్రోత్సాహం అందించిన స్టేట్ జనరల్ సెక్రెటరీ రామస్వామిని మేయర్, కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

# వాటిని గమనించే జగన్ ముందస్తుకు వెళ్లాలనుకుంటున్నారు : చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ముందస్తు ఎన్నికలు వచ్చినా.. పార్టీ శ్రేణులు అందుకు సిద్ధంగా ఉండాలని తెదేపా అధినేత చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రజల్లో రోజు రోజుకూ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని.. ప్రభుత్వాన్ని ఎంతో కాలం నడపలేమనే విషయం సీఎం జగన్‌కు అర్థమవుతోందని చెప్పారు. పార్టీ గ్రామ, మండల కమిటీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. బాదుడే బాదుడు, సభ్యత్వ నమోదు, ఓటర్ వెరిఫికేషన్, మహానాడు తదితర అంశాలపై పార్టీ శ్రేణులతో సమీక్షించారు.‘‘జగన్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు బూటకమేనని ప్రజలకు అర్థమవుతోంది. ఆ వర్గం.. ఈ వర్గం అని లేకుండా అందరిలోనూ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత కనిపిస్తోంది. వీటన్నింటినీ గమనించిన సీఎం జగన్.. ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నారు. కష్టాల్లో ఉన్న రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీపైనే ఆశలు పెట్టుకున్నారు. గ్రామాల్లో తెదేపాకు స్వాగతాలు, గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో వైకాపా నేతలకు నిలదీతలే ఇందుకు నిదర్శనం. వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా తెదేపా నేతలు గ్రామ స్థాయి వరకు ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా ఇంటింటికీ వెళ్లాలి. నాయకులు అనే వారు నిత్యం ప్రజలకు దగ్గరగా ఉండాలి. జగన్ ప్రభుత్వంపై వచ్చిన తీవ్ర వ్యతిరేకత అన్ని వర్గాల ప్రజల్లో, అన్ని ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తోంది’’ అని చంద్రబాబు తెలిపారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా తన పర్యటనల్లో వస్తున్న స్పందనను ఈ సందర్భంగా పార్టీ నేతలతో చంద్రబాబు పంచుకున్నారు.



# మాజీ కేంద్రమంత్రి చిదంబరం ఓ ఆర్థిక ఉగ్రవాది

**- వెంటనే అరెస్ట్ చేయాలి - ఐపిసి సెక్షన్ అన్ని నేరాలకు ఆయన పాల్పడ్డాడు**

**- 2004-14 వరకు వివిధ హోదాలలో చిదంబరం తీసుకున్న నిర్ణయాలపై సమగ్ర విచారణ చేపట్టాలి**

**- ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి డిమాండ్**

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం ఒక ఆర్థిక ఉగ్రవాది,అతనిని వెంటనే అరెస్టు చెయ్యాలని వైఎస్ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు వి విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ట్విట్టర్ లో చిదంబరంపై వరుస ట్వీట్లు సంధించారు.చిదంబరం ఓ ఆర్థిక ఉగ్రవాది అని, అతనికి నైతిక విలువలు లేవని ఘాటుగా వ్యాఖ్యానించారు. న్యాయ కళాశాలలు చిదంబరం వ్యవహారాలను కేస్ స్టడీలుగా తీసుకోవాలని సూచించారు. మనీ ల్యాండరింగ్ నుంచి చైనా పౌరులకు లంచాలు తీసుకుని వీసాలు ఇప్పించారని చిదంబరంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రమంత్రి హోదాలో చిదంబరం ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ)లోని అన్ని నేరాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. తక్షణమే చిదంబరంను అరెస్ట్ చేయాలని ఓ హ్యాష్ ట్యాగ్‌ను కూడా పోస్ట్ చేశారు.

2004- 14 మధ్యలో కేంద్ర మంత్రి హోదాలో చిదంబరం తీసుకున్న అన్ని నిర్ణయాలు, వ్యవహారాలపై విచారణ చేపట్టాలని ఆయన కోరారు. అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టించిన చిదంబరం అత్యంత దారుణంగా వ్యవహరించారని మండిపడ్డారు.

అయితే ఇప్పుడు పరిస్థితి అంతా తారుమారైం దని పెర్కొన్నారు. చిదంబరం చేసిన పాపం ఇప్పుడు ఫలాలు ఇస్తోందని వ్యాఖ్యానించారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డ చిదంబరం కోట్ల ధనాన్ని సంపాదించారని ఆయన పేర్కొన్నారు. చిదంబరంను సంఘ వ్యతిరేకిగా అభివర్ణించిన ఆయన అన్ని నేరాలకు పాల్పడ్డ చిదంబరం ఆర్థిక, రాజకీయ అంశాలపై ధైర్యంగా ఉపన్యాసాలు ఇచ్చిన వైనం ఇప్పటిదాకా తనకు అర్థమే కాదన్నారు. అధికారంలో ఉండగా దోపిడీలకు పాల్పడ్డారని చిదంబరంపై మండిపడ్డారు. చిదంబరం పాల్పడ్డ అక్రమాల కారణంగా సర్కారీ ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని చెశారని అన్నారు. అధికారంలో వుండగా ధనికుల కోసం పేదలను దరిద్రంలో కూరుకుపోయేలా చిదంబరం వ్యవహరించారని



ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో అనాడు స్కాంలకు పాల్పడ్డ అందరి తోనూ చిదంబరం ఒప్పందాలు కుదుర్చున్నారని చెప్పారు.తాను చేసిన అన్ని తప్పులకు చిదంబరం ఇప్పుడు మూల్యం చెల్లించు కోవాల్సిన సమయం ఆసన్నమైందని ఎంపీ విజయసాయిరెడ్డి జోస్యం చెప్పారు.

## ఉత్తమ పరిశోధనలకు
# గీతం పిహెచ్‌డి అవార్డు

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : సైన్స్, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విభాగాలలో జరిపిన అధ్యయనాలకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పలువురు పరిశోధక విద్యార్థులకు పిహెచ్‌డి డాక్టరేట్‌లను ప్రకటించింది. ఈ మేరకు గీతం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ ఒక ప్రకటనలో వెల్లడించారు. చెఱకు పిప్పి, కొబ్బరి, వేరుశెనగ వ్యర్థాలు, ధాన్యం ఊక వంటి బయోమాస్‌లు ఎనర్జి స్టోరేజ్‌కు ఏ విధంగా ఉపయోగపడతాయో పరిశోధన జరిపినందుకు గాను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని డాక్టర్ ఎన్.లలిత కుమారి అధ్యయనం ద్వారా వెల్లడించారు. తన పరిశోధన ద్వారా శక్తి వనరుల నిల్వ కోసం బయోమాస్ ఉత్పత్తులను ఏ విధంగా తయారు చేయవచ్చో అమె సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలో మధుమేహం, ఊబకాయం, హైపర్‌టెన్సన్, మద్యపానం సంబంధిత రోగులలో జన్యు పరమైన కారణాలు, జీవన శైలి, ఆరోగ్య అలవాట్ల ప్రభావంపై జరిపిన పరిశోధనకు గాను బయోకెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థిని జె.సి.స్వర్ణలతకు గీతం పిహెచ్‌డి అవార్డు ప్రకటించారు. ప్రొఫెసర్ కె.విజయ రాఛెల్ పర్యవేక్షణలో డాక్టర్ స్వర్ణలత తన అధ్యయనాలను జరిపారు. ఐటి రంగంలో ఉద్యోగస్తులు సంస్థకు దీర్ఘకాల పనిచేయడానికి గల కారణాలు, సంస్థలో పని సంస్కృతి ప్రభావంపై జరిపిన పరిశోధనకు గాను గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ పరిశోధక విద్యార్థి బి.గుర్గాప్రసాద్ శాస్త్రికి పిహెచ్‌డి అవార్డు లభించింది. ప్రొఫెసర్ జి.రాఘవయ్య పర్యవేక్షణలో డాక్టర్ బి.గుర్గాప్రసాద్ తన పరిశోధనను జరిపారు. ఉద్యోగస్తులకు సంస్థకు గల సంబంధాలు మెరుగుకు పలు సూచనలు చేశారు.



**విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ సిహెచ్. శ్రీకాంత్ (ఐపీఎస్) ఉత్తర్వులు ప్రకారం దిశా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. నిర్మల ఆధ్వర్యంలో దిశా పీస్ సిబ్బంది 1) ఏయు హాస్టల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించి, యాంటి- ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ , విమెన్ సేఫ్టీ, వాటి గురించి, పోక్సో యాక్ట్ గురించి వివరించి 2) జైల్ రోడ్ జంక్షన్ వద్ద ఏరియాలో కాలేజీ స్టూడెంట్స్ తో మరియు ప్రజలతో దిశా యాప్ ప్రాముఖ్యత గురించి వివరించి వారితో దిశా ఎస్ ఓ ఎస్ యాప్పు ఇన్స్టాల్ చేయించి రిజిస్టర్ చేయించినారు.**

# ఖరీఫ్ సీజన్ కోసం సమాయుక్తం కావాలి

***- జాయింట్ కలెక్టరు కె.ఎస్. విశ్వనాధన్***



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఈ సంవత్సరం ఋతుపవనాలు ఒక వారం ముందుగా రానున్నందున అధికారు లందరూ సమాయుక్తం కావాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాధన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, సూక్ష్మ సేద్యం, పశు సంవర్ధక శాఖ మొదలగు క్షేత్ర స్థాయి సిబ్బందితో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఋతుపవనాలు త్వరగా రానున్నందున రైతులందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నాణ్యమైన విత్తనాలు కొరత లేకుండా తగిన స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ- క్రాపింగ్ గత ఏడాది 90 శాతం చేశామని ఈసారి శత శాతం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం సేకరణలో ధాన్యం రకం మరియు నాణ్యత పరిశీలించాలని పేర్కొన్నారు . నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ ఏ. డి. అప్పలస్వామి, పశు సంవర్ధక శాఖ జే.డి. డా.రామకృష్ణ, ఉద్యానవనశాఖ అధికారి కె.శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీలు.. ప్రభుత్వం ఉత్తర్వులు

అమరావతి (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్, జూనియర్ స్థాయిలో అధికారులను బదిలీ చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. మొత్తం 17 మంది ఐపీఎస్‌ల పోస్టింగ్‌లలో మార్పు చేర్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**బదిలీ అయిన ఐపీఎస్ అధికారులు..**

- ఎల్‌కేవీ రంగారావు - క్రీడలు, సంక్షేమం విభాగం ఐజీపీ, రైల్వే ఏడీజీగా అదనపు బాధ్యతలు.
- ఎస్వీ రాజశేఖర్ బాబు - ఆక్టోపస్ డీఐజీ, శాంతిభద్రతలు డీఐజీ (అదనపు బాధ్యతలు).
- పీహెచ్‌డీ రామకృష్ణ - ఏసీబీ డీఐజీ, టెక్నికల్ సర్వీసెస్ డీఐజీ (అదనపు బాధ్యతలు).
- కేవీ మోహన్ రావు - పోలీసు శిక్షణ వ్యవహారాల డీఐజీ.
- ఎస్.హరికృష్ణ - విశాఖ రేంజ్ డీఐజీ(ప్రస్తుత హోదా), కోస్టల్ సెక్యూరిటీ డీఐజీ (అదనపు బాధ్యతలు).
- గోపీనాథ్ జెట్టి - గ్రేహౌండ్స్ డీఐజీ, న్యాయ వ్యవహారాల ఐజీపీ (అదనపు బాధ్యతలు).
- కోయ ప్రవీణ్ - 16వ బెటాలియన్ కమాండెంట్. ఆ స్థానంలో పనిచేస్తున్న డి.ఉదయభాస్కర్‌ను పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు.
- విశాల్ గున్నీ - 6వ బెటాలియన్ కమాండెంట్ (ప్రస్తుత హోదా), విజయవాడ రైల్వే ఎస్పీ(అదనపు బాధ్యతలు).
-రవీంద్రనాథ్ బాబు - కాకినాడ జిల్లా ఎస్పీ (ప్రస్తుత హోదా), ఏపీఎస్పీ 3వ బెటాలియన్ కమాండెంట్ (అదనపు బాధ్యతలు). - అజితా వేజేండ్ల - అనంతపురంలో 14వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ (ప్రస్తుత హోదా), గుంతకల్ రైల్వే ఎస్పీ (అదనపు బాధ్యతలు). ఆ స్థానంలో పనిచేస్తున్న పి. అనిల్ బాబును పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ. - జి.కృష్ణకాంత్ - రంపచోడవరం అదనపు ఎస్పీ ఆపరేషన్స్. - పాడేరు అదనపు ఎస్పీ పి.జగదీశ్ చిత్తూరు జిల్లా అదనపు అడ్మిన్ ఎస్పీగా బదిలీ.
- తుహిన్ సిన్హా - పాడేరు అదనపు ఎస్పీ అడ్మిన్‌గా బదిలీ.
- బిందు మాధవ్ గరికపాటి - పల్నాడు జిల్లా అదనపు అడ్మిన్ ఎస్పీగా బదిలీ.
- పీవీ రవికుమార్ - విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా బదిలీ.

## అలనాటి విశాఖ మున్సిపల్ చైర్మన్ బుద్ధవరపు నారాయణమూర్తి
# పంతులు సేవలు ప్రశంసనీయం

**- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అలనాటి వైజాగ్ పట్టణం మున్సిపల్ చైర్మన్ బుద్ధవరపు నారాయణ మూర్తి పంతులు సేవలు అమోఘమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రశంసించారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్ లో సీనియర్ జర్నలిస్ట్ బుద్ధవరపు శివరామకృష్ణ కలసి ఆయన విగ్రహాన్ని లేదా చిత్రపటాన్ని జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు లేదా ప్రధాన కార్యాలయంలో అనువుగా ఉన్న చోట ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కీర్తిశేషులు నారాయణ మూర్తి పంతులు 1901లో అప్పటి వైజాగ్ పట్నం మున్సిపాలిటీకి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. అతని సేవలను అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించి రావు బహదూర్, దివాన్ బహదూర్ గా బిరుదు ఇచ్చిందని, ఆయన పాలకొండ, చీపురుపల్లి, పార్వతీపురం, విజయనగరం, బొబ్బిలి, నర్సీపట్నం, గుణుపూర్ తదితర ప్రాంతాలలో తాసిల్దార్ గా పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని, చివరగా హుజూర్ డిప్యూటీ కలెక్టర్ గా పదవీ విరమణ పొందారన్నారు.

గుణుపూర్ పనిచేసే సమయంలో గ్రామ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎవిఎన్ కాలేజ్ ఫౌండర్ గా పనిచేశారని, 1901లో విశాఖ క్వీన్ మేరీస్ హై స్కూల్ లో బాల్యవివాహాలు, ఆడపిల్లల చదువు కొరకు ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారని తెలిపారు. వైజాగ్ పట్టణంలో చేసిన పారిశుధ్యం అభివృద్ధి గురించి అప్పటి మద్రాస్ శానిటేషన్ కమిషనర్ ద్వారా ప్రశంసలు పొందారని, ఆయన తుది శ్వాస విడిచే వరకూ బుద్ధవరపు గార్డెన్స్ లో నివసించే వారిని తెలిపారు.

నారాయణ మూర్తి పంతులు గారి భార్య, ఆస్తి, అయిన స్థలమును నాడు కలెక్టర్ ఆఫీస్ కి విరాళంగా ఇచ్చారని, ప్రస్తుతం రీడింగ్ రూమ్ కూడా ఆయనే ఏర్పాటు చేశారని, అయన మహాభారతం, రామాయణం, భగవద్గీత, ఉపనిషత్తులపై ఆచార్యులతో విరివిరిగా చర్చించే వారిని తెలిపారు.

ఆయన చైర్మన్ గా ఉన్నప్పుడు వైజాగ్ పట్నం నకు ఎంతో కీర్తి ప్రతిష్టలు సంపాదించారని తెలిపారు. ఆయన జ్ఞాపకార్థం ఆయన చిత్రపటానికి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలుపుతూ జర్నలిస్ట్ శివరామకృష్ణ ఇచ్చిన వినతిని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.

# విశాఖ ఆర్టీసీ డ్రైవర్లకు వింత మెమోలు జారీ

అమరావతి: విశాఖ ఆర్టీసీ డ్రైవర్లకు వింత మెమోలు జారీ చేశారు. బస్సు మైలేజ్ తగ్గిపోవడానికి డ్రైవర్‌లే కారణమని అధికారులు అంటున్నారు. పెరిగిన ఖర్చును డ్రైవర్ల జీతాల్లో నుంచి ఎందుకు వసూలు చేయకూడదంటూ డిపో మేనేజర్ల మెమోలు జారీ చేశారు. విశాఖ సింహాచలంతో పాటు పలు డిపోల్లో మెమోలు జారీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ల మెమోలపై డ్రైవర్లు మండిపడుతున్నారు. తాము తిరిగే రూట్లలో కిలోమీటర్ ఫర్ లీటర్ తగ్గిపోతే దానికి మేమెలా బాధ్యులు అవుతామని డ్రైవర్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com